భువనగిరిలోని ప్రగతినగర్‌లో ముస్తాబైన మన్నా చర్చి

క్రిస్మస్ వేడుకలకు చర్చీలు ముస్తాబు

భువనగిరి అర్బన్, డిసెంబర్ 23 : ఈ నెల 25న క్రిస్మస్ వేడుకలకు పట్టణంలోని చర్చీలు ముస్తాబయ్యాయి. చర్చీలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. పట్టణంలోని ప్రగతినగర్‌లో మన్నా చర్చి, హౌజింగ్ బోర్డులో జోజప్ప దేవాలయం, కిసాన్‌నగర్ మెయిన్ రోడ్డుపై గాస్పాల్ చర్చి, అర్బన్‌కాలనీలో సీఎన్ చర్చి, శృతినగర్‌లో బాఫిస్టుతో పాటు, రైల్వే స్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన చర్చీలు ముస్తాబయ్యాయి.

భూదాన్‌పోచంపల్లి : లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో వివిధ వేషధారణలో ఆకట్టుకుంటున్న చిన్నారులు

పాఠశాలల్లో క్రిస్మస్ వేడుకలు

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 23 : పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శనివారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి హై స్కూల్‌లో మేరీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గుత్తా కవిత, ప్రిన్సిపాల్ చందన, వైస్ ప్రిన్సిపాల్ రమేశ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : కృష్ణావేణి హైస్కూల్‌లో..

క్రిస్మస్‌ను సంతోషంగా జరుపుకోవాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి
- క్రైస్తవులకు క్రిస్మస్ కానుకల పంపిణీ

భూదాన్‌పోచంపల్లిలో క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 23 : క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లిలో క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం అందించే క్రిస్మస్ కానుకలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, తాసీల్దార్ వీరబాయి, ఎంపీడీఓ బాలశంకర్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, నాయకులు తడక వెంకటేశం, పాక మల్లేశ్‌యాదవ్, సామ మధుసూదన్‌రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, భోగ భానుమతి, భారత లవకుమార్, గునిగంటి రమేశ్‌గౌడ్, బండారు ప్రకాశ్‌రెడ్డి, కనమోని శంకర్, భోగ స్వామి, అంకం పాండు, మెరుగు యతినందం, గునిగంటి వెంకటేశం, గుండు నవీన్, విష్ణు, శశికళ, నీలమ్మ పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : పట్టణంలోని ఎంఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ బీరు మల్లయ్య, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి యాదయ్య, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం అందజేసిన క్రిస్మస్ కానుకలను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగళ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీవాణి, నాయకులు గడ్డం బాల్‌రెడ్డి, గోలి నరేందర్‌రెడ్డి, కాసుల ఆంజనేయులగౌడ్, పంజాల పెంటెయ్య, బెండె ప్రవీణ్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

భూదాన్‌పోచంపల్లి : పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ పనులపై పూర్తి వివరాలు అందజేయాలని, ప్రత్యేక నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. పిల్లాయిపల్లి కాల్వ ఇరిగేషన్ ఏఈ, డీఈ సమావేశానికి గైర్హాజరవడంపై ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యేను ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, తాసీల్దార్ వీరాబాయి, ఎంపీడీఓ బాలశంకర్ సత్కరించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షురాలు బత్తుల మాధవీశ్రీశైలం గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వలిగొండలో క్రిస్మస్ కానుకలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ రమేశ్‌రాజ్

సంస్థాన్‌నారాయణపురం : క్రిస్మస్ కానుకలు అందిస్తున్న ఎంపీపీ ఉమాదేవి

వలిగొండ : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వం అందిస్తున్న క్రిస్మస్ కానుకలను ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్ శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బోళ్ల లలితాశ్రీనివాస్, ఎంపీటీసీలు కుందారపు యశోద, జ్యోతి పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో క్రిస్మస్ కానుకలను ఎంపీపీ గుత్తా ఉమాదేవి పంపిణీ చేశారు. అదే విధంగా రూ.28వేలను పాస్టర్లకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు కట్టెల భిక్షపతి, మైల యాదవరెడ్డి, ఎంపీటీసీ గాలయ్య, తాసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ రాములు, జూనియర్ అసిస్టెంట్ జానయ్య పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించాలి

- 23వ వార్డు కౌన్సిలర్ రేణుక

శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను పరిశీలిస్తున్న అధికారులు

భువనగిరి అర్బన్, డిసెంబర్ 23 : పట్టణంలోని 23వ వార్డులో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించాలని కౌన్సిలర్ పడిగెల రేణుకా ప్రదీప్ కోరారు. శనివారం పట్టణంలోని విద్యుత్ అధికారి (ఏఈ) సాయికృష్ణకు వినతి పత్రం అందజేశారు. పోచమ్మవాడ, కామునికంత, ఇందిరానగర్ ప్రాంతాల్లో నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని, లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. విద్యుత్ అధికారులు పోచమ్మవాడలో శిథిలావస్థకు చేరిన స్తంభాలను పరిశీలించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

భువనగిరి అర్బన్, డిసెంబర్ 23 : సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. శనివారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లను అందజేయాలన్నారు. గ్రామ సభల ద్వారా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, కొండమడుగు నాగమణి, ఎల్లయ్య, మైసయ్య, ఎల్లయ్య, అంజిరెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

బడి బయటి బాలుడు బడిలోకి

గుండాల, డిసెంబర్ 23 : బడి బయట పిల్లలు తప్పనిసరిగా బడిలో చేరాలని గుండాల సీఆర్పీ లింగయ్య అన్నారు. శనివారం మండలంలోని గంగాపురం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బడికి వెళ్లకుండా ఉన్న జనగామ జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామం నుంచి వలస వచ్చిన దౌపాటి రామ్‌చరణ్‌ను గుర్తించారు. బాలుడి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి సమీపంలోని పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు తప్పనిసరిగా బడిలోనే ఉండాలని అన్నారు. బాలుడిని పాఠశాలలో చేర్పించడంపై లింగయ్యను పలువురు అభినందించారు.

గంగాపురంలో వివరాలు నమోదు చేసుకుంటున్న సీఆర్పీ లింగయ్య

PUBLIC NOTICE

The General Public and all concerned are hereby informed that my client Sri. Uppala Vinod Kumar, S/o. Uppala Narsing Rao, aged about 45 years, Occ: Bank Employee, H.No.1-1-258, Plot No.40, Road No.1, RBI Colony, Mohan Nagar, Kothapet, R.R. District, has entered into agreement to purchase all land bearing Plot Nos.78 & 79, admeasuring 484.0 Sq. Yards., in Sy.Nos. 164, 167,164/E1, 164/E2,164/E2/2, 164/E1/2,167/A2, situated at Chandupatla Village, Bhongiri Mandal, Yadadri Bhongiri District, with its owners (i) Koukuntla Shekar Goud, S/o. K. Lingaswamy Goud,R/o. Mansoorabad, L.B. Nagar, R.R. District (ii) Belide Venkatesh S/o. B. Eshwaraiah, R/o. Kisan Nagar, Bhongiri town, Yadadri Bhongiri District and others & Eedulakanti Ashok, S/o. Shankaraiah, R/o. Raigir Village, Bhongiri Mandal, Yadadri Bhongiri District and another and paid substantial amount towards advance and earnest money.
Any person or persons or institutions having any right, interest over the aforesaid property may contact the undersigned with all relevant documents in original in support of their claim within (7) days from the date of this publication, thereafter, our clients will proceed to complete the sale transaction and objections if any raised thereafter will not be entertained.

Sd/- M/s. V. MANOJ KUMAR
ADVOCATE
H.No. 2-4-36/E, PLOT No.12,
ROAD No.9, NEW NAGOLE COLONY,
HYDERABAD
MOBILE No. 9948098503